ఘనంగా సునీతాజగదీశ్‌రెడ్డి జన్మదిన వేడుకలు

కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

సూర్యాపేట టౌన్, డిసెంబర్ 20: మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి సతీమణి, ఎస్ ఫౌండేషన్ చైర్‌పర్సన్ గుంటకండ్ల సునీత జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాజీ జడ్పీటీసీ జీడి బిక్షం బీఆర్ఎస్ మండల నాయకులతో కలిసి కేక్ కట్ చేశారు.సూర్యాపేట మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు శ్రీనివాస్, రమణారెడ్డి, యాదగిరి, వెంకట్‌రెడ్డి, అశోక్, శంకర్‌నాయక్, వాసుదేవరెడ్డి, సుదర్శన్, ఈదుల యాదగిరి, మహేశ్, చందు తదితరులు పాల్గొన్నారు.

సూర్యాపేటలో బిగ్‌బాస్ రన్నరప్ గౌతమ్‌కృష్ణ సందడి

గౌతమ్‌కృష్ణతో ఫొటోలు దిగుతున్న యువత

సూర్యాపేట టౌన్, డిసెంబర్ 20: బిగ్‌బాస్ సీజన్ 8లో రన్నరప్‌గా నిలిచిన సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 3వ వార్డుకు చెందిన సినీ నటుడు డాక్టర్ గౌతమ్‌కృష్ణ శుక్రవారం సందడి చేశారు. జిల్లా కేంద్రంలోని పలు కళాశాలల్లో పర్యటించి తనకు మద్దతిచ్చిన యువకులకు ధన్యవాదాలు తెలిపారు. అందరి సహకారంతోనే తాను రన్నరప్‌గా నిలిచానని తెలిపారు. బిగ్‌బాస్ సాగిన తీరు, తనకు ఎదురైన సవాళ్లను ఈ సందర్భంగా అందరితో పంచుకున్నారు.

పంచాయతీ కార్యదర్శిపై అవినీతి ఆరోపణలు

- డీఎల్‌పీఓ విచారణలో గందరగోళం

విచారణ చేపడుతున్న డీఎల్‌పీఓ యాదగిరి

చిలుకూరు, డిసెంబర్ 20: మండలంలోని సీతారాంపురం గ్రామ పంచాయతీ కార్యదర్శి అవినాశ్ రెడ్డి అక్రమాలకు పాల్పడుతున్నాడని మాజీ సర్పంచ్ పల్లా ఉపేందర్‌తో పాటు పలువురు గ్రామస్తులు ఇటీవల కలెక్టరేట్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో శుక్రవారం డీఎల్‌పీఓ యాదగిరి గ్రామంలో విచారణ చేపట్టారు. అయితే, ఈ విషయంలో గ్రామస్తులు రెండు వర్గాలు విడిపోయారు. కార్యదర్శి అక్రమాలకు పాల్పడుతున్నాడని, అతడిని బదిలీ చేయాలని ఒక వర్గం గొడవ చేయగా, కార్యదర్శి ఎలాంటి అక్రమాలు చేయట్లేదని, నిబంధనలకు మేరకే పనిచేస్తున్నాడని, బదిలీ చేయొద్దని మరో వర్గం వారు డీఎల్‌పీఓ ఎదుటే వాగ్వాదానికి దిగారు. దీంతో వాస్తవాలను పరిశీలించి పూర్తి స్థాయిలో విచారణ చేసి తగిన నివేదికను ఉన్నతాధికారులకు అందజేస్తామని డీఎల్‌పీఓ తెలిపారు.

మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణ జన్మదిన వేడుకలు

చైర్‌పర్సన్ అన్నపూర్ణకు శుభాకాంక్షలు తెలుపుతున్న కమిషనర్ శ్రీనివాస్, అధికారులు

సూర్యాపేట టౌన్, డిసెంబర్ 20: సూర్యాపేట మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ జన్మదిన వేడుకలను శుక్రవారం పట్టణంలోని ఆయా వార్డుల్లో ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ అధికారులు, సిబ్బంది ఆమెను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాస్, ఈఈ ఎం.కిరణ్, డీఈ వి.సత్యారావు, ఆర్ఓ కల్యాణి, టీపీఎస్ శశికుమార్, జూనియర్ అసిస్టెంట్లు గౌసుద్దీన్, ప్రసాద్, మధు, హరీశ్ తదితరులు పాల్గొన్నారు.

గడ్డిపల్లి హైస్కూల్‌లో స్వచ్ఛ భారత్

పాఠశాలలో చెత్తను ఎత్తుతున్న విద్యార్థులు

గరిడేపల్లి, డిసెంబర్ 20: కృషి విజ్ఞాన కేంద్రంలో శిక్షణ పొందుతున్న మల్లారెడ్డి యూనివర్సిటీ అగ్రికల్చర్ విద్యార్థినులు శుక్రవారం గడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో కలిసి స్వచ్ఛ భారత్, హరితహారం కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణాన్ని శుభ్రపరిచారు. పర్యావరణ పరిరక్షణ, పరిసరాల పరిశుభ్రతపై పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ విద్యార్థినులు జి.అనిత, డి.అన్విషా, సీహెచ్. వర్షిత, ఈ.అశ్విని, ఎస్.దీక్షిత, దివ్య, లావణ్య, నేహ తదితరులు పాల్గొన్నారు.

మామిళ్లగూడెంలో విద్యార్థినుల పర్యటన

మోతె: గ్రామీణ కృషి అనుభవ కార్యక్రమంలో భాగంగా సికింద్రాబాద్‌లోని లయోలా అకాడమీ డిగ్రీ అండ్ పీజీ కాలేజీ అగ్రికల్చర్ విద్యార్థినులు శుక్రవారం మండల పరిధిలోని మామిళ్లగూడెం గ్రామంలో పర్యటించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి దేవేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ NAMASTHE TELANGANA CLASSIFIEDS

NAME CHANGE

I MITTAPALLY YEDUKONDALU, S/o. BUCHAIAH, (Old Name) R/o. H.No.3-4, Tirumalagiri (V), Tirumalagiri (Sagar) Mandal, Nalgonda Dist. Telangana State, Declare that I changed my name from MITTPALLY YEDUKONDALU (Old Name) to MITTAPALLY KONDAL (New Name).

NLG-

NAME CHANGE

I MITTAPALLY RAMANAMMA, W/o. KONDAL, (Old Name) R/o. H.No.3-4, Tirumalagiri (V), Tirumalagiri (Sagar) Mandal, Nalgonda Dist. Telangana State Declare that I changed my name from MITTPALLY RAMANAMMA to MITTAPALLY RAMANA (New Name).

NLG-

ఉద్యోగ అవకాశం

★ మిర్యాలగూడ పరిసర ప్రాంతంలో రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగంలో పనిచేయుటకు MBA పూర్తి చేసిన మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. సంప్ర : 9396610312

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన మేరకు క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ ద్వారా డబ్బులు ట్రాన్స్ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...

ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/- ప్రతి అదనపు లైన్‌కు 50/-

Note: 3+1 Scheme Available Minimum 4 Lines, Extra Line - Extra Amount

నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.

నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | ఉమ్మడి నల్గొండ : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777630 | తొలుపునూర : 9182777638

ప్రభుత్వం దిగొచ్చే వరకు దీక్ష

- సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్లు

బోనాలతో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహిస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు

సూర్యాపేట, డిసెంబర్ 20: ప్రభుత్వం దిగొచ్చే వరకు సమగ్ర శిక్ష ఉద్యోగుల దీక్ష కొనసాగుతుందని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్లు వెల్లడించారు. గత కొద్దిరోజులుగా సమగ్ర శిక్ష ఉద్యోగుల చేపడుతున్న దీక్ష శుక్రవారంతో 11వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా మహిళా ఉద్యోగినులు పెద్ద సంఖ్యలో బోనాలతో కలెక్టరేట్ గేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. ఎన్నికల ముందు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీనే నిలబెట్టుకోవాలని తాము డిమాండ్ చేస్తున్నామని, కొత్తగా ఏ కోరికలు కోరడం లేదని చెప్పారు. ఈ దీక్షకు టీఎస్ ఎస్‌యూఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఝాన్సీసౌజన్య, ఐఈఆర్‌పీ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు సాంబశివరావు, పీటీఐ రాష్ట్ర కార్యదర్శి ఎస్‌కే సైదులు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో గండ వెంకటేశ్వర్లు, వెంకటరమణ, రాంబాబు , సుదర్శన్, నవీన్, అంజి, సోమేశ్, అరుణ, శరీన్, విజయకుమారి, కవిత తదితరులు పాల్గొన్నారు.

వైజ్ఞానిక ప్రదర్శనలు విద్యార్థుల సృజనాత్మకతకు ప్రతీకలు

- జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రామారావు

వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థులు

కోదాడ టౌన్, డిసెంబర్ 20: వైజ్ఞానిక ప్రదర్శనలు విద్యార్థుల సృజనాత్మకతకు ప్రతీకలుగా నిలుస్తాయని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు అన్నారు. కోదాడలోని సీసీ రెడ్డి కాన్వెంట్‌లో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు జరిగిన 52వ జిల్లాస్థాయి విద్య బాల వైజ్ఞానిక ప్రదర్శన ముగింపు వేడుకలు శుక్రవారం నిర్వహించగా, ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థుల ప్రతిభను గుర్తించి ప్రోత్సహిస్తే అన్ని రంగాల్లో రాణిస్తారన్నారు. అనంతరం అతిథుల సమక్షంలో విజేతలకు అన్ని విభాగాల్లో బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్, జిల్లా సైన్స్ అధికారి ఎల్.దేవరాజు, మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని ప్రమీల, వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, కోదాడ ఎంఈఓ సలీంషరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

శాంతిభద్రతలపై ప్రజలకు నమ్మకం కలిగించాలి

- సీఐ రాజశేఖర్

స్టేషన్‌లో రికార్డులను పరిశీలిస్తున్న సీఐ రాజశేఖర్

పెన్‌పహాడ్, డిసెంబర్ 20: పెన్‌పహాడ్ పోలీస్ స్టేషన్‌ను సీఐ రాజశేఖర్ శుక్రవారం సందర్శించి రికార్డుల వివరాలను ఎస్ఐ గోపీకృష్ణను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీసు సిబ్బందికి పలు సూచనలు చేశారు. నేరాలను నియంత్రించడంతో పాటు శాంతిభద్రతలపై ప్రజలకు నమ్మకం కలిగించాలని తెలిపారు. గ్రామాల్లో పర్యటిస్తూ ప్రజల్లో భద్రతా భావాన్ని పెంపొందించాలన్నారు. డయల్ 100కు కాల్ రాగానే వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని సమస్య పరిష్కరించాలన్నారు. ప్రజా ఫిర్యాదుల్లో ఎలాంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని సూచించారు. సిబ్బంది పని తీరును పరిశీలించడంతో పాటు పెండింగ్ ఫైల్స్, పోలీస్ స్టేషన్ రికార్డులను, పరిసరాలను పరిశీలించారు. ఎవరైనా శాంతిభద్రతలకు విఘాతం కలిగించినా, పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా చేసినా, గంజాయి వంటి మాదక ద్రవ్యాల రవాణా చేసినా కఠినమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ గోపీకృష్ణ, ఏఎస్ఐ రాములు, హెడ్ కానిస్టేబుల్ యాదగిరి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

'విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి'

విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న ఉపాధ్యాయులు

నాగారం, డిసెంబర్ 20: విద్యార్థులను మత్తు పదార్థాల బారినపడకుండా కాపాడాలని నాగారం సెక్టార్ సూపర్‌వైజర్ ప్రమీల అన్నారు. శుక్రవారం నషా ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా ఫణిగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మత్తు పదార్థాల వల్ల కలిగే నష్టం గురించి అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మత్తు పదార్థాలకు అలవాటు పడి విద్యార్థులు తమ ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

'కాంట్రాక్ట్ ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలి'

డీఎంహెచ్ఓ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న ఏఎన్ఎంలు

తుంగతుర్తి, డిసెంబర్ 20: కాంట్రాక్ట్ ఏఎన్ఎంలకు రాత పరీక్ష లేకుండా రెగ్యులర్ చేయాలని కోరుతూ జిల్లా కేంద్రంలోని డీఎంహెచ్ఓ కార్యాలయం ఎదుట మండలానికి చెందిన ఏఎన్ఎంలు శుక్రవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత కొన్ని సంవత్సరాలుగా వైద్యారోగ్య శాఖలో కాంట్రాక్ట్ పద్ధతిలో విధులు నిర్వహిస్తున్నామని, కరోనా సమయంలో తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా విధులు నిర్వర్తించామన్నారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని జిల్లా వైద్యాధికారి కోటాచలంకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్ట్ ఏఎన్ఎంలు స్వప్న, భారతి, కమల, రజిత, మమత తదితరులు పాల్గొన్నారు.

'విద్యార్థులు పరిశుభ్రత పాటించాలి'

విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ ఆశ్రితరెడ్డి

నూతనకల్, డిసెంబర్ 20: విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని మండల వైద్యాధికారి ఆశ్రితరెడ్డి అన్నారు. శుక్రవారం గుండ్ల సింగారంలోని కేజీబీవీలో విద్యార్థినులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విద్యార్థులు ఆరోగ్యంగా ఉండాలంటే సబ్బుతో చేతులు కడుక్కోవడం, గోర్లు ఎప్పటికప్పుడు కత్తిరించుకోవడం, నోటి శుభ్రత పాటించడం, ఆహారంలో పోషక పదార్థాలు అధికంగా ఉండేలా చూసుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ప్రత్యేకాధికారి మాధవి, సీహెచ్ఓ చరణ్‌నాయక్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో డీసీఎం డ్రైవర్ మృతి

చివ్వెంల, డిసెంబర్ 20: రోడ్డు ప్రమాదంలో డీసీఎం డ్రైవర్ మృతిచెందిన ఘటన మండలంలోని ఐలాపురం శివారులో జాతీయ రహదారి 365 బీబీపై శుక్రవారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. ఎస్ఐ కనకరత్నం కథనం ప్రకారం.. నల్లగొండ జిల్లా కట్టంగూరు మండలం ఎరసానిగూడెం గ్రామానికి చెందిన రేపాక సురేందర్ రెడ్డి (49) డీసీఎం డ్రైవర్. శుక్రవారం హైదరాబాద్ నుంచి జార్ఖండ్‌కు లోడ్‌తో వెళ్తుండగా మార్గం మధ్యలో గుర్తు తెలియని వాహనాన్ని ఢీకొట్టాడు. దీంతో డీసీఎం ముందు భాగం నుజ్జునుజ్జు కావడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడి బావమరిది వెంకటరెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ తెలిపారు.

బైక్‌ను ఢీకొట్టిన లారీ

- మహిళ మృతి

కోదాడ రూరల్, డిసెంబర్ 20: బైక్‌ను లారీ ఢీకొట్టడంతో ఓ మహిళ మృతిచెందిన ఘటన మండలంలోని తొగర్రాయి గ్రామ శివారులో కోదాడ, మేళ్లచెర్వు ప్రధాన రహదారిపై శుక్రవారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. కోదాడ పట్టణానికి చెందిన విజయలక్ష్మి (38) తన భర్త రమేశ్‌తో కలిసి తొగర్రాయిలో తన పిన్ని కుమారుడి దహన సంస్కారాలకు హాజరైంది. అనంతరం తిరిగి కోదాడకు వెళ్తుండగా గ్రామ శివారులో బైక్‌ను వెనుక నుంచి లారీ ఢీకొట్టడంతో విజయలక్ష్మి అక్కడికక్కడే మృతిచెందింది.

అదుపుతప్పి కారు బోల్తా

- ముగ్గురికి తీవ్రగాయాలు

కోదాడ రూరల్, డిసెంబర్ 20: అదుపుతప్పి కారు బోల్తాపడి ముగ్గురికి తీవ్రగాయాలైన ఘటన కోదాడ పట్టణ శివారులోని 65వ నంబర్ జాతీయ రహదారిపై శుక్రవారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. ఏపీలోని విజయవాడకు చెందిన ఎస్.మురళి, పద్మావతి,ఎన్.వీరేశన్, రాజకుమారి, శ్రీనిధి అనే ఐదుగురు కారులో హైదరాబాద్ బయలుదేరారు. కోదాడ పట్టణ శివారు కోమరబండ సమీపంలోని ఇటుక బట్టీల వద్దకు రాగానే కారు అదుపుతప్పి పల్టీకొట్టింది. ఈ ప్రమాదంలో పద్మావతి, రాజకుమారి, మురళికి తీవ్రగాయాలు కాగా, పద్మావతి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది. సమాచారం అందుకున్న 108 సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని క్షతగాత్రులను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం విజయవాడకు తరలించారు.

అక్రమంగా మట్టిని తరలిస్తున్న టిప్పర్ సీజ్

సూర్యాపేట రూరల్, డిసెంబర్ 20: అసైన్డ్ భూమి నుంచి అనుమతి లేకుండా ఎర్రమట్టిని తరలిస్తున్న ఒక టిప్పర్, జేసీబీని మైనింగ్, రెవెన్యూ అధికారులు శుక్రవారం సీజ్ చేశారు. మైనింగ్ అసిస్టెంట్ జియాలజిస్టు విజయరామరాజు తెలిపిన వివరాల ప్రకారం.. ఇమాంపేటలో ప్రభుత్వ భూమిలో ఎలాంటి అనుమతులు లేకుండా ఎర్రమట్టిని తరలిస్తున్నారనే సమాచారంతో దాడులు చేసి టిప్పర్, జేసీబీని సీజ్ చేసినట్లు తెలిపారు. దాడిలో ఆర్ఐ శ్రీధర్, టెక్నికల్ అసిస్టెంట్ వెంకన్న పాల్గొన్నారు.

'భూ దందాలపై ప్రశ్నించినందుకే కేసు'

సూర్యాపేట టౌన్, డిసెంబర్ 20:రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భూ దందాలను ప్రశ్నించినందుకే మాజీ మంత్రి కేటీఆర్‌పై కేసులు నమోదు చేస్తున్నారని సూర్యాపేట మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిశోర్ మండిపడ్డారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ఫార్ములా ఈ-రేసుపై తాను చర్చకు సిద్ధమని కేటీఆర్ చెప్పినా భయంతో ప్రభుత్వం వెనుకడుగు వేసిందని విమర్శించారు. రాష్ట్రంలో ప్రభుత్వ పథకాలను అమలు చేయకపోగా, ప్రశ్నించిన ప్రతిపక్ష నేతలపై కేసులు పెడుతున్నారని దుయ్యబట్టారు. కూల్చివేతలే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ప్రజల ఆకాంక్షల కోసం జైలుకెళ్లిన చరిత్ర కేసీఆర్ కుటుంబానికి ఉందని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం పతనం ప్రారంభమైందని, తెలంగాణ సమాజంలో దోషులుగా నిలబడే రోజులు దగ్గర పడ్డాయని హెచ్చరించారు.

కేటీఆర్‌పై అక్రమ కేసును ఎత్తివేయాలి

- బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై.వెంకటేశ్వర్లు

సూర్యాపేట టౌన్, డిసెంబర్ 20: మాజీ మంత్రి కేటీఆర్‌పై పెట్టిన అక్రమ కేసును వెంటనే ఎత్తివేయాలని బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై.వెంకటేశ్వర్లు శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు అమలు చేయకుండా తప్పించుకునేందుకు బీఆర్ఎస్ నాయకులపై తప్పుడు కేసులు పెడుతూ ప్రజలను గందరగోళ పరుస్తోందని విమర్శించారు.

'కాంగ్రెస్ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయి'

వీరప్రసాద్ యాదవ్

అర్వపల్లి, డిసెంబర్ 20: ఫార్ములా ఈ-రేసు వ్యవహారంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై ఏసీబీ కేసు నమోదు చేయడం అన్యాయమని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు, మాజీ జడ్పీటీసీ దావుల వీరప్రసాద్ యాదవ్ అన్నారు. శుక్రవారం ఆయన అర్వపల్లిలో విలేకరులతో మాట్లాడారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం లోపాలను ప్రజల్లోకి తీసుకుపోతున్నందుకే కేటీఆర్‌పై తప్పుడు కేసు నమోదు చేశారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని, కేటీఆర్‌పై నమోదు చేసిన కేసును ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు కడారి నరేశ్, నాయకులు బైరబోయిన పెద్దయ్య, మామిడాల రాజలింగం, వెంకన్న, పులిచర్ల ప్రభు, మల్లేశ్, మామిడి సైదులు, నాగరాజు, చంద్రయ్య, పరమేశ్, శ్రీకాంత్, లక్ష్మణ్, బింగి సాయి పాల్గొన్నారు.

'కక్షపూరితంగానే కేటీఆర్‌పై కేసు'

హుజూర్‌నగర్ రూరల్, డిసెంబర్ 20: కాంగ్రెస్ ప్రభుత్వం కక్షపూరితంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌పై పెట్టిన అక్రమ కేసు న్యాయస్థానంలో నిలబడదని మాజీ జడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఏడాది కాలంగా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కేటీఆర్‌పై అనేక ఆరోపణలు చేసిందని, ఏ ఒక్కటీ కూడా నిరూపించలేకపోయిందన్నారు. ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేయకుండా, ప్రజల దృష్టిని మళ్లించాలన్న ఉద్దేశంతో ఇలాంటి చర్యలకు పాల్పడుతుందని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులపై పెట్టిన తప్పుడు కేసులను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

అక్రమ కేసులను సహించం

- బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకుడు నవీన్‌కుమార్

సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకుడు రాపోలు నవీన్‌కుమార్

నేరేడుచర్ల, డిసెంబర్ 20: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావుపై కుట్రపూరితంగా కేసులు నమోదు చేస్తే బీఆర్ఎస్ శ్రేణులు చూస్తూ ఊరుకోరని బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకుడు రాపోలు నవీన్‌కుమార్ అన్నారు. శుక్రవారం స్థానిక బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేయకుండా, కక్షపూరిత రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు ఇనపాల పిచ్చిరెడ్డి, పల్లెపంగ నాగరాజు, హుస్సేన్, భరత్, నాగరాజు పాల్గొన్నారు.

అక్రమ కేసులతో ప్రశ్నించే గొంతుకలను ఆపలేరు

- బీఆర్ఎస్ పాలకవీడు మండలాధ్యక్షుడు అంజిరెడ్డి

పాలకవీడు, డిసెంబర్ 20: అక్రమ కేసులతో ప్రశ్నించే గొంతుకలను ఆపలేరని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కిష్టిపాటి అంజిరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. హామీలు అమలు చేయాలంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రభుత్వాన్ని ఎండగడుతుంటే, తట్టుకోలేని ప్రభుత్వ పెద్దలు కేసులు పెడుతున్న విషయాన్ని తెలంగాణ ప్రజానీకం గమనిస్తుందని తెలిపారు. బీఆర్ఎస్ నాయకులకు కేసులు కొత్తకాదని అన్నారు. ఇప్పటికైనా అక్రమ కేసులు పెట్టడం మానుకొని, ప్రజలకు ఇచ్చిన హామీలను చిత్తశుద్ధితో అమలు చేయాలని పేర్కొన్నారు.

'బీఆర్ఎస్‌కు భయపడి కేసులతో వేధింపులు'

గరిడేపల్లి, డిసెంబర్ 20: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై పెట్టిన అక్రమ కేసును ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు ఖండించాలని జిల్లా మైనార్టీ విభాగం నాయకుడు, పార్టీ మాజీ మండల ప్రధాన కార్యదర్శి మన్సూర్ అలీ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాజకీయ కక్షలో భాగమే కేటీఆర్‌పై కేసు అన్నారు. కేటీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ పార్టీ సాగిస్తున్న పోరాటాలకు భయపడి కేసులతో వేధిస్తున్నారని అన్నారు. వెంటనే కేటీఆర్‌పై పెట్టిన అక్రమ కేసును ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.

రాష్ట్రస్థాయి కరాటే పోటీలకు కిట్స్ కళాశాల విద్యార్థినులు

కరాటే పోటీలకు ఎంపికైన విద్యార్థులతో కళాశాల యాజమాన్యం

కోదాడ టౌన్, డిసెంబర్ 20: కోదాడలోని కిట్స్ మహిళా ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన ఇద్దరు విద్యార్థినులు రాష్ట్ర స్థాయిలో నిర్వహించనున్న సీఎం కప్ కరాటే పోటీలకు ఎంపికైనట్లు కళాశాల చైర్మన్ నీలా సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం విద్యార్థినులను కళాశాల డైరెక్టర్ డాక్టర్ నాగార్జునరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ గాంధీ, వివిధ విభాగాల అధిపతులు, కరాటే శిక్షకురాలు మాధవి అభినందించారు.

బీఆర్ఎస్ నాయకుడి కుటుంబానికి పరామర్శ

రామకృష్ణ కుటుంబాన్ని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి

గరిడేపల్లి, డిసెంబర్ 20: మండలంలోని పాత అప్పన్నపేట గ్రామంలో ఇటీవల మృతిచెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, తెలంగాణ ఉద్యమకారుడు, మాజీ సర్పంచ్ రామకృష్ణ కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే, ఆగ్రోస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి శుక్రవారం పరామర్శించారు. ఈ కార్యక్రమంలో హుజూర్‌నగర్, మిర్యాలగూడ వ్యవసాయ మార్కెట్ కమిటీల మాజీ చైర్మన్లు కడియం వెంకటరెడ్డి, ధనావత్ చిట్టినాయుడు, పీఏస